# జులై 15 కరెంట్ ఎఫైర్స్

## జాతీయం

### బ్రహ్మపుత్ర నది పరివాహకంలో భారత్ సొరంగ నిర్మాణం

బ్రహ్మపుత్ర నది పరివాహకంలో, నది కింద సొరంగ మార్గాన్ని నిర్మించాలని భారత్ సూత్ర ప్రాయంగా నిర్ణయించింది. చైనా సరిహద్దుకు ఇది సమీపంలో ఉంటుంద. ఇది పూర్తి అయితే అస్సాం, అరుణాచల్ ప్రదేశ్‌ల మధ్య సంవత్సరం అంతా ప్రయాణించడానికి సాధ్యం ఏర్పడుతుంది. ఈ సొరంగం అస్సాంలోని గొహ్‌పూర్, నుమాలిఘడ్‌లను కలుపుతుంది. ఆయుధాలను తరలించేందుకు కూడా ఇది అనువుగా ఉంటుంది. గంటకు 80 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేందుకు ఇబ్బంది ఉండదు.

### పోషకాహారంపై ఐకాస నివేదిక

2004తో పోలిస్తే 2019 నాటికి పోషకాహారంతో బాధ పడుతున్న వారి సంఖ్య 6 కోట్ల మేర తగ్గిందని ఐక్యరాజ్య సమితి తాజా నివేదికలో పేర్కొంది.

నివేదిక పేరు: ఆహార కొరత, పౌష్టికాహార లోపాల నివారణ పురోగతి'. ఈ నివేదికలోని ముఖ్య అంశాలు

-2004-06లో పౌష్టికాహారంతో బాధ పడుతున్న వారి సంఖ్య 24.9 కోట్లు ఉండగా, 2017-19 నాటికి 18.92 కోట్లకు చేరింది

-పౌష్టికాహారంతో ఇబ్బందులు పడిన వారి సంఖ్య, జనాభాలో శాతాల్లో పరిశీలిస్తే 2004-06లో 21.7% ఉండగా, 2017-19లో 14 శాతానికి చేరింది

## ద్వైపాక్షిక అంశాలు

### భారత్-ఈయూ అణు ఒప్పందం

పౌర అణు ఒప్పందం కుదుర్చుకోడానికి గత 13 సంవత్సరాలుగా భారత్, యురోపియన్ యూనియన్‌ల మధ్య జరుగుతున్న చర్చల్లో పురోగతి కనిపించింది. ఒప్పందానికి సంబంధించి ఒక ఫ్రేమ్ వర్క్ కూడా రూపకల్పన అయింది. దీనికి సంబంధించి పూర్తి స్థాయి చర్చలు ఇరు పక్షాల మధ్య జులై 2020లో నిర్వహించనున్నారు. భారత్ తరఫున ప్రదాన మంత్రి నరేంద్రమోడి వ్యవహరిస్తుండగా, ఈయూ తరఫున యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు చార్లెస్ మైఖేల్, యురోపియన్ కమిషన్ అధ్యక్షుడు వండర్ లెయోన్ పాల్గొంటారు.

## ఆర్థికాంశాలు

### ఎఫ్‌పీవో మార్గదర్శకాల విడుదల

వ్యవసాయ రంగంలో చిన్న, సన్నకారు రైతుల వృద్ధికోసం ఉద్దేశించిన 'ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్'కు సంబంధించి కేంద్రం కొన్ని మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ వ్యవస్థల్లో రైతులు, పాల వ్యాపారస్తులు, మత్స్యకారులు, చేతి వృత్తుల వాళ్లు ఉంటారు.

-ఎఫ్‌పీవోలో 300 మంది రైతులు ఉండాలి (ఇందులో 50% మేర చిన్న, ఉపాంత రైతులు ఉండాలి)

-ఈశాన్య రాష్ట్రాల్లో 100 సభ్యులు ఉండొచ్చు

-ప్రతి ఎఫ్‌పీవోకు కేంద్రం రూ 18 లక్షలు ఇవ్వనుంది

-సభ్యులకు రుణాలు ఇచ్చేందుకు క్రెడిట్ గ్యారెంటీ ఫండ్‌ను కూడా ఏర్పాటు చేస్తారు



**Download Vyoma Online App from Google Paly Store**